

శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్ : గోర్తి సాయి సుబ్రహ్మణ్యం

శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ - సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యం గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంధ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.

గమనిక : ఎవరైనా ఈ మాగజైన్ లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు

సంపుటి : 06

సంచిక : 02

శ్రావణ పౌర్ణమి

ఆగస్టు 22 , 2021

## నేపథ్యం

## రాగద్వేషాలు తాకని గురు సేవ

## శ్రావణ పూర్ణిమ ప్రత్యేక సంచిక

| శ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం | శ్రీ సత్సంగంలో శ్రీ సార్ రాగ ద్వేషాలకు మూలమైన ఇష్టాఇష్టా లను సగురు కృపకోసం ఎలా మలచుకొంటూ గురుసేవ సాగించాలో తెలుపుతున్నారు.<br><br>http://saimastersevatrust.org/Speeches/Likes_and_Dislikes_1.mp3 |
|---|---|

రాగ ద్వేష వియుక్తేస్తూ -విషయాన్ ఇన్ద్రియే శ్చరణ్
ఆత్మ వశ్యా ర్విదేయాత్మ - ప్రసాద మది గచ్చతి




సద్గురు శ్రీ  సుబ్బరామయ్య మహారాజ్ సమాధి


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ ధర్మాస్వామి

**చదువరులకు విజ్ఞప్తి: ఆడియో వినుటకు అండర్లైన్ చేసి వున్న ఆ సెక్షన్ underlined టైటిల్స్ లను క్లిక్ చేయండి.**

# విషయ సూచిక



| # | విషయం | పేజీ నెంబర్ |
|---|---|---|
| 1 | సంపాదకీయం | 4 |
| 2 | శ్రీ సార్ గురుసేవ : ఆచరణాత్మక భోధ | 8 |
| 3 | భక్తుల అనుభవాలు | 16 |
| 4 | సార్ తో (సాయి శివ డైరీ) విషయాలు | 20 |
| 5 | శ్రీ సుబ్బరామయ్య సార్ లెటర్ లు | 25 |
| 6 | నిత్య సత్యులు శ్రీ సార్ తో అనుభవము | 29 |
| 7 | మహాత్ముల వాక్యాలు | 31 |


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

# సంపాదకీయం

## రాగద్వేషాలు తాకని గురుసేవ

శ్రీ భరద్వాజ మాష్టారి నాన్నగారైన శ్రీ అనంతాచార్యులు వారు, వారి సహచరలు అయిన శ్రీ పున్నయ్య శాస్త్రి గారితో train.... లో ప్రయాణం చేస్తుంటారు. ఒక రాత్రి అంతా ప్రయాణం మరురోజు కూడా కొంత ప్రయాణం ఉండడంతో ఉదయం స్నానం, సంధ్యల ప్రస్తావన వస్తుంది. శ్రీ అనంతాచార్యులు ఉదయమే 3గం|| లకే లేచి స్నానం చేద్దాము అంటారు. పున్నయ్య శాస్త్రిగారు “నిజమే! అలా చేయడం వల్ల మన స్నానసంధ్యలకు అటంకం రాదు” అనుకుంటుండగా, శ్రీఅనంతాచార్యులు “అలా వేకువనే స్నానం చేయడం వల్ల (పరమాత్మ స్వరూపులైన ) ఇతరులకు మనవల్ల ఆటంకం ఉండదు” అంటారు. కాయికమైన ఆచరణలో మానసికంగా మన భావం ఎలా ఉండాలో, ధర్మాచరణలో ఉండవలసిన భావమేమో మనము ఈ సంఘటనలో గ్రహించగలము. "అన్ని జీవులలో వెంకయ్య ఉన్నాడని రాసుకోయ్యా" అనే భావంతో చేసే ఏ పని అయిన గురుసేవ అవుతుందని, తెలుపుతుంది సంఘటన. శ్రీ మాష్టారు “సద్గురువు విశ్వరూపుడనే గుర్తు ధర్మాచరణకు పట్టుకొమ్మయనీ”, సద్గురుసేవ "గురుమధ్యేస్థితంవిశ్వం ....." అన్న ఎరుక తో కూడిన ధర్మాచరణతో ఆరంభం అవుతుంది అనీ సాయి ప్రభోదామృతం, మాష్టారి ప్రవచనాలలో తెలుపుతారు.

శ్రీ మాష్టారు, సుబ్బరామయ్య సార్ ఒకసారి ఒంగోలు బస్టాండులో దిగి ఇంటికి వెళ్లాలి. రిక్షా వాడిని “ఎంతకు వస్తావు ?” అని అడిగితే చాలా ఎక్కువ చెబుతాడు. మాష్టారు మరో రిక్షా వాడితో సరైన ఖరీదుకు మాట్లాడి ఆ రిక్షా ఎక్కబోతుండగా మొదటి రిక్షావాడు "రిక్షా ఎక్కిన మొఖాలే !" అని అంటాడు. శ్రీ మాష్టారు వేంటనే అతని దగ్గరగా వెళ్ళి "రిక్షా వేసిన మొఖమేనా" (నీది) అంటారు. ఆ తరువాత శ్రీ సుబ్బరామయ్య సార్ కు మాష్టారు వివరిస్తూ “మనం అతనికి తగిన సమాధానం ఇవ్వడం ద్వారా బుద్ధి నేర్పకుంటే ఎందరో అమాయకులను తన మాటలతో భాదిస్తాడు” అంటారు. శ్రీ మాష్టారు చేసే వాచిక సేవలో భావము "అన్ని జీవుల్లోని విశ్వగురుని, సద్గురుని" గుర్తించి సేవించే ఆచరణ.

శ్రీ మాష్టారి గొప్పదనాన్ని ఓర్వలేని కొందరు సంకుచితులు అపవదులు కల్పించి కొందరు రౌడీలను కూడా శ్రీ మాష్టారిపై ప్రేరేపిస్తారు. ధనుంజయ్ అను అతడు రోజూ శ్రీ మాష్టారి వద్దకు కత్తి పట్టుకు వచ్చి నోటికి ఏ మాటవస్తే అదిఅరుస్తూ, కొట్టడానికి కూడ సిద్దమవుతూ బెదిరిస్తూ ఉంటాడు. భక్తులు “సార్, మీరు ఒక్క మాట చెప్పండి. అతని సంగతి చూస్తాము” అంటారు. శ్రీ మాష్టారు మాత్రం భావంలో నైన ఆందోళన, భాధ, కోపం వహించక "ఏమి ధనుంజయా !" అంటూ పలకరిస్తూ ఉంటారు. ఇలా నెలరోజులు అతని విపరీత ప్రవర్తన, శ్రీ మష్టారి గారి సహజ సిద్దమైన "అల్లామాలిక్" ఎరుకతో ఆచరణ ప్రకటమవుతుంది. తరువాత

అతనికి మాష్టారి గొప్పదనం, నిజం తెలిసి ఎంతో పశ్చాత్తాపం తో తనవల్ల పెద్ద తప్పు జరిగిందని, క్షమించమని  శ్రీ మాష్టారి కాళ్ళపై పడతాడు. శ్రీ మాష్టారు “నీవేమి చేసావు ? ధనుంజయా! అంతా అందరికి చేసేది సాయినాధుడే !" అని ఎట్టి భేధ భావం వహించక వ్యవహరిస్తారు. క్షమిస్తారు. (అనంతరం అతనిలో ఉత్తమ మార్పు వస్తుంది). ఈ సంఘటన రాగద్వేషాలు వహించక అన్ని జీవులలో సద్గురువే ఉన్నారని, సద్గురు సంకల్ప అనుసారమే సర్వం జరుగుతొందనే ఎరుకతో, సద్గురుని మానసికంగా సేవిస్తున్న శ్రీ మాష్టారి “గురుసేవ" విధానాన్ని తెలుపుతుంది. శ్రీ మాష్టారు ప్రభోదామృతంలో కూడ ఈ విషయాన్ని మరలా మరలా హెచ్చరిస్తారు.

గురుసేవకు ఈ గుర్తు, ఎరుకే మూలము, కీలకము అని శ్రీ సార్ ఒక “సత్సంగము-సేవ” గూర్చి లక్ష్మక్క గారికి వ్రాసిన లేఖ లో వివరిస్తారు. మందిరాలలోను, సామూహిక కార్యక్రమాలలోను భగవంతుని, సద్గురుని సేవించాలని ఎందరో పూనుకుంటారు. కాని అసలు గురుసేవ అంటే ఏమిటో మరచి "వంతులు, కీచులాటలు, పోటీలకు" దిగుతారు అన్న వాస్తవాన్ని విశదీకరిస్తారు. శ్రీ సార్ ఒక సత్సంగ సందేశంలో కూడా  “అన్ని జీవుల రూపంలో ఉన్న విశ్వగురుని గుర్తిస్తూ వారికి చేసే సేవే నిజమైన సేవ, సద్గురువు మెచ్చే సేవ” అని తెలుపుతారు . ఆ ఎరుకే మనం మానసికంగా, వాచికంగా, కాయికంగా చేసే  గురుసేవకు పట్టుకొమ్మ అని పై

సంఘటనలలో ఈ మహాత్ముల ఆచరణ, ఉద్బోధి. అట్టి సేవ ద్వారా మనలోని గురునిపై వున్న అజ్ఞానము అనే పేడతట్టను ధ్వంసం చేసుకోవడమే గురుసేవ అని శ్రీ సార్ లేఖ తెలుపుతుంది. మనలో "నేను, నేను" అనే ఎరుక వెనుక దాగి వున్న జ్ఞాన జ్యోతి అయిన సద్గురునిపై గల ముసుగు అయిన అరిషడ్వర్గాలనే పేడ తట్టను అన్ని జీవులలో గురుని గుర్తించి చేసే వాచక, మానసిక, కాయీక సేవల ద్వారా (వి)చ్ఛిన్నం చేయడమే గురుసేవ" అని, ఆది నుండీ తుది వరకు ఈ భావం, ఎరుక ఉండి చేసేది మాత్రమే గురుసేవ అయి సద్గురుని మెప్పిస్తుందని శ్రీ సార్, మాష్టార్ల ఉద్బోధ.

అట్టి భావం లోపించిన, మరుగు పడిన వెంటనే గురుసేవ పేరిట జరిగే అన్నదానాలు కానీ, ఆచరణగాని, ఇటు వంతులు కీచులాటలకు కానీ, అటు మౌడ్యానికి కానీ దారితీస్తాయని శ్రీ సార్ లెటర్ లో, మాష్టారు "సాయి ప్రభోదామృతం" లో వివరిస్తారు. సాయి నాధుడే అన్ని వ్యక్తుల, జీవుల, మహాత్ముల, దేవతల రూపాలలో ఉన్నారని అనుభవపూర్వకంగా చాటడమే శ్రీ సాయి చేసినదని, అట్టి అనుభవం మరుగున పడుట వలననే ధర్మాచరణ, నైతిక పరివర్తన అసాధ్యమవుతోంది అని శ్రీ మాష్టారు "సాయి లీలామృతం" ముందుమాటలోను, మాష్టారి ప్రవచనాలలోను చెబుతారు. మానసికంగా ఇట్టి మర్పు రావడమే గురుసేవ వల్ల వచ్చే పరిణితి, దాని ద్వారానే మనలో "నేను, నాది" అనే భావాలు పలచబడి, రాగద్వేషాల నుండీ

బయటపడగలమనీ లేకుంటే సద్గురుని సహచర్యం చిక్కినా సరే పాము, మేక వంటి తిర్యక్ జన్మలు తప్పవనీ “చెన్నబసప్ప, వీరబద్రప్పల” సంఘటనల ఆధారంగా మాస్టారు ప్రభోదామృతంలో హెచ్చరిస్తారు.

వీరి ఆచరణ, భోదలు తెలిపేది "సాయియే అన్నిరూపాలు", "అన్ని జీవులలో వెంకయ్య ఉన్నాడని వ్రాసుకో”, "గురు మధ్యే స్తితం విశ్వం.. ", "వాసుదేవ: సర్వ మితి", అనుసరించి అన్ని జీవుల రూపాలలో ఉన్న గురుని గుర్తించి నడుచుకొనే ప్రయత్నము, శ్రద్ధ గురుసేవఆవుతుందనీ, ఆ ఎరుక మరపు అజ్ఞానము, రాగ ద్వేషాలకు దారి తీస్తుందని. వాచా, మానసికంగా, కాయికంగా అట్టి ఎరుక తో నడుచుకొనే ప్రయత్నము, శ్రద్ధ తో సహజ సిద్దమైన ఆచరణ సద్గురుని మెప్పించే (గురుసేవ) మార్గమనీ, అట్టి గురుసేవ వల్లే "నేను నీలో ఉన్నాను, నీవు నాలో ఉన్నవు", “అన్ని జీవులను సమానంగా చుచుకుంటే దేముడు కనబడతాడు" అన్న సద్గురు కృప, భగవదనుభవం కల్గుతయినీ తెలుపుతుంది.

## శ్రీ సార్ గురుసేవ : ఆచరణాత్మక భోధ

శ్రీ సార్ ఆచరించి చూపిన గురుసేవను ఇచ్చట కొద్దిగా వివరించుకుందాము. రాగద్వేషాలకు ప్రేరేపించే పరిస్థితులు ఎన్ని ఎదురైనా, గురువు విశ్వరూపుడనే ఎరుక మరుగున పడక ఎలా ఉత్తమ గురు సేవ కొనసాగించారో గుర్తిద్దాము. శ్రీ సార్ అవలంబించిన గురుసేవా మార్గాలు

1. సత్సంగము
2. అన్నం వండి మాస్టారి బృందంలోనివారికి పెట్టడం
3. శ్రీ స్వామివారి సమాధి మందిరంలో సేవ
4. శ్రీ స్వామివారి వద్ద పూజ
5. నియమ పాలన
6. పుస్తక ప్రచురణ
7. కట్టడాలు
8.ఆశ్రితులను ఆదరించడం / చాకడం- తనవద్దకు వచ్చినవారికి శ్రీ స్వామి వారి గూర్చి తెల్పడం, ఆశ్రయం కల్పించడం, మార్గదర్శకత్వం చేయడం.

ఈ అన్నింటిలో రాగద్వేషాలు ప్రేరేపించే పరిస్థితులు తటస్థించడం, శ్రీ సార్ వాటిని సద్గురునిపై ఎరుకతో దాటుతూ గురుసేవలో ఆచరణాత్మక భోద చేయడం చూస్తాము.


1. శ్రీ సార్ సత్సంగం మొదలుపెట్టగానే కలిచేడులో రామకృష్ణయ్య, "ఎంత తినాలని వచ్చావు?" అని త్రాగి గోలచేయడం, ఇతరులు అతనికి బుద్ధి చెప్పాలన్నా, ద్వేషం వహించక, "మనం ఓరిమి వహించకుంటే బాబా మెచ్చరు" అని చెప్పి ఓరిమి వహించడంతో అతనిలోనే మార్పు రావడం జరిగింది.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

అట్లే గొలగమూడిలో కూడా మందిరంలో సత్సంగం చేస్తుండగా, మైక్ లాగివేయడం వంటి పిల్ల చేష్టలు ఇతరులు చేస్తే, సత్సంగం సాగనీయకుండా ఎన్నో అడ్డంకులు కలిగిస్తే, శ్రీ మాస్టారి సందేశాన్ని అనుసరించి, శ్రీ స్వామి లీలలను చిన్న చిన్న పుస్తకాల రూపంలో అందరికీ పంచి, సత్సంగం కొనసాగించారేగానీ అడ్డుపడిన వారిపై రాగద్వేషాలలో చిక్కుకోవడం, లేదా, సద్గురుసేవ అయిన సత్సంగం మానడమూ చేయలేదు.

గిట్టనివారు, గొలగమూడిలో ఉంటే చంపుతామని బెదిరించినా, శ్రీస్వామిపై విశ్వాసంతో అక్కడే నిశ్చింతగా నిద్రించి, సద్గురువు విశ్వరూపుడన్న ఎరుక సహజసిద్ధం చేసుకుని, మనందరికీ గురు సేవకు మార్గదర్శకులు అయ్యారు శ్రీ సార్.

2. శ్రీ మాస్టారి వద్దకు వచ్చే అందరి భక్తులకు శ్రీసార్‌తో పాటు వంట వండి వార్చేవారు. వంటతో పాటు, వడ్డనవరకూ అన్నీ చేసినా, "నాకు పెట్టండి, నాకు పెట్టండి" అని తినటమేగానీ, కనీసం కృతజ్ఞతలు తెలుపని, పైగా ఎగతాళి చేసే "భక్తులకు" కూడా అన్నం పెట్టడమేగాక, వారి కంచాలు కడిగి, అచ్చట శుభ్రంచేసే పనిని సైతం చేయగలగడం, "అన్ని రూపాల్లో వెంకయ్య ఉన్నాడని వ్రాసుకో" అన్న ఆచరణకు పరాకాష్ట. రాగ ద్వేషాలను తాకనీయని ఎరుకతో సద్గురు సేవలో ధీరోదాత్తత.

3. శ్రీ సార్ మందిరంలో సేవ చేసే రోజులలో, ఉదయం 4 గంటలకు వెళితే, 9 గంటలకే మరలా రావడం. సాయంత్రం మరలా 6 గంటలకు వెళితే, రాత్రి 12-1 గంటల వరకు పూజ మొదలు, మనియార్డర్లు ఎక్నాలడ్జ్ చేసి వారికి విభూతి పంపడం, ఖర్చుల లెక్కలు వ్రాయడం మొదలగు ఎన్నో పనులు ఉండేవి. శ్రీ సార్ ఒక్కరే అక్కడ చదువుకున్నవారు అవడంతో పై పనులు అన్నింటినీ వారే చేసేవారు. సార్ ఇంత చేస్తున్నా, ఏదో తప్పుడు సాక్ష్యం చెప్పలేదని, మదరం కమిటీ వారందరూ సార్‌పై కినుక వహించడం జరిగింది. పైగా వారి ఆటలు సాగనివ్వడంలేదనే భేదభావంతో, సంకుచిత భావంతో స్వామి ఇష్టానుసారం జరగాలనే గుర్తు మరుగునపడి, ఒక సందర్భంలో శ్రీ సార్‌నే చంపుతామన్న బెదిరింపు, వ్యతిరేకత వ్యక్తం అయ్యింది.

శ్రీ స్వామి సమాధి మందిరంలో జరిగే ప్రతి సేవ సార్, శ్రీ బరిగెల నాగయ్యగారి సహకారంతో ఏర్పరిచినదే అయినా సరే, శ్రీ సార్‌కు స్వామి సేవకులనే కనీస గుర్తింపు, కమిటీ సభ్యులలో శ్రీ ఆదినారాయణగారి హయాము తర్వాత కనబడదు. ఇప్పటి మందిర కార్య నిర్వహణ అధికారులుగానీ, కార్యకర్తలుగానీ శ్రీ సార్ చేసిన సహకారాన్ని, వేసిన పునాదిని గుర్తించినది లేదు.

కానీ, శ్రీ సార్‌లో ఈ విషయాలన్నింటిపట్ల నిర్లిప్తతే వ్యక్తమవుతుంది. ఈ కమిటీ వ్యవహారములలో 15-20 సం|| ఉండి బయటకు వచ్చాక, కనీసం

తన గుర్తింపుకోసం ఏనాడు ప్రాకులాడటం గానీ, ఇంత చేసాను అన్న భావం గానీ సార్‌లో ఎక్కడా కానరాదు. గురుసేవగా ఆచరించి, గురుసేవలోనే జీవించిన మహాత్ములు శ్రీ సార్.

4. శ్రీ స్వామివారి పూజను శ్రీ సార్ “శ్రీ మష్టారి పంథా” ను అనుసరించి ఏర్పరిచినది. 15 సంవత్సరాలకు పైగా ప్రధాన పూజారిగా నిర్వహించినది శ్రీ సారే ఐనా, శ్రీ సార్‌ను, ఆయన చేయని నెపానికి పూజనుండి తొలగిస్తే, కినుక వహించడంగానీ, ప్రతిఘటన సాధించాలని రాగద్వేషాలలో చిక్కుకోవడంగానీ లేక, స్వామి తనను వేరేవిధంగా సేవించుకోమన్న ఆదేశంగా హృదయపూర్వకంగా స్వీకరించి ఆచరించడం శ్రీ సార్‌కే చెల్లింది. సద్గురువే సర్వానికి కర్త అన్న ఎరుకతో కర్తృత్వం తను వహించక, ఇతరులకు ఆపాదించక సద్గురు స్మరణ, సంపూర్ణ శరణాగతే మార్గంగా, గురు కృపే ధ్యేయం గా సాగిన మహితాత్ములు. "సద్గురుడు విశ్వరూపుడు," "అల్లా మాలిక్" అన్న ఎరుక సహజ సిద్ధమైతేగానీ ఇట్టి ఆచరణ సాధ్యం కాదు. ఆ ఎరుకలో చరించి, దానిని సహజ సిద్ధంచేసుకున్న శ్రీ సార్ గురుసేవ మనలో జాగృతి కల్గించాలని ప్రార్థిద్దాం.

5. శ్రీ సార్ గొలగమూడిలో నివాసం, "నీ అన్నం నువ్వు తిను" అన్న నియమపాలన కూడా సాఫీగా సాగినట్లు ఎక్కడా లేదు. నియమపాలనకు, చాపల్యాలను, శారీరిక సుఖాలను ఎంతో శ్రమతో అధికమించడమేగాక, ఎంతో ఎదురుగాలిని ఎదుర్కొని సాగించవలసి వచ్చింది. ఈ ఆచరణలో

కూడా ఎచ్చట వ్యక్తిగత రాగ ద్వేషాలలో చిక్కక, సద్గురు సేవ చెయ్యడం శ్రీ సార్‌కే చెల్లింది.

"నీ అన్నం నువ్వు తిను" అన్న శ్రీ స్వామివారి ఆదేశాన్ని అనుసరించి, ఎచ్చటకు వెళ్ళినా శ్రీ సార్ తన అన్నం తను తీసుకు వెళ్ళడమే, గ్యాస్ (కిరోసిన్?) స్టవ్ తీసుకుని వెళ్ళి వండడమే చేసేవారు. Spot evaluationకు గానీ, మరే ఇతర ప్రయాణాలు అయినా, ఇది పాటించాల్సిందే. సార్ సహ ఉపాధ్యాయులు, "సుబ్బరామయ్య అడవిలో అయినా వంట వారుస్తారు" అని హేళన చేయడంకూడా ఉండేది. కానీ శ్రీ స్వామిపై ఎరుకతో, భల్లూకపు పట్టుదలతో కొనసాగించడంవల్ల, వారికే శ్రీ సార్ సహాయం అవసరం రావటం, కొన్ని సందర్భాలలో సార్‌ను request చేసి, సార్ వద్ద అన్న తినడం, "సుబ్బరామయ్య అడవిలో అయినా అన్నం పెడతాడు" అని ప్రశంసించడం జరిగింది.

అలానే గొలగండి నివాసం నియమపాలన వల్ల సార్ స్కూల్‌కి వర్షంలో తడిసి వెళ్ళడం, రెండు జతల బట్టలు పట్టుకెళ్ళి, తడిసిన బట్టలు మార్చుకుని, రెండో జతలో స్కూలుకు వెళ్ళడం చేసేవారు. ఇంత పట్టుదలతో చేస్తున్నా, స్కూలుకు ఎప్పుడైనా ఆలస్యం అయితే, ఇతరులను ఎవ్వరినీ రెజిస్టర్‌లో సంతకం ఎప్పుడు పెట్టినా అడగని హెడ్మాస్టర్, సార్ భావాలు వ్యక్తిగతంగా నచ్చక, సార్ వచ్చేసరికి తీసేయడం, భక్తులని ఎగతాళి చేయడం చేసేవారు. గురుసేవలో వ్యక్తిగత హేళనలని భరిస్తూ రాగ ద్వేషాలలో చిక్కక, ఎలా

చెయ్యాలో శ్రీ సార్ ఆచరణ తెలుపుతుంది. అట్లే, గొలగమూడిలో నివాసానికి, స్థలం వద్ద నుండి, పాక.. షెడ్ ఇల్లు వేసుకోవడం వరకూ శ్రీ సార్‌కు అచ్చటి "భక్తులు" ఎన్ని కష్టాలు కల్గించినా, రాగద్వేషాలకు తావీయక, "గురు సేవ" సాధించిన ఘనులు శ్రీ సార్. అందుకే తరువాత కాలంలో ఎందరికో గొలగమూడిలో కష్టాలకు ఓర్చి స్వామి కృపను పొందటానికి ప్రేరణ గా నిలిచారు శ్రీ సార్.

6. పుస్తక ప్రచురణ విషయంలోకూడా గొలగమూడి మందిర ట్రస్టు నుండి ఏ సహకారం లేకపోగా, ఇచ్చట పుస్తకాలు అమ్ముతున్నారనీ, వ్యాపారం చేస్తున్నారనీ నిందలు ఎదురైనా, అడుగడుగునా శ్రీ స్వామి సార్‌కు ఎలా సహాయంచేసి ఆ సేవ చేయించుకున్నారో గురుస్తుతి పుస్తకంలో మనం వివరంగా చూడగలం.

7. శ్రీ సార్ సాయిమాష్టర్ నిలయం, బ్రహ్మంగారి మఠంనుండి, సాయిమాష్టర్ విద్యాలయం వరకూ నిర్వహించిన కట్టడాలలో శ్రీ సార్ ఒక శ్రామికునిగా పనిచేసారేతప్ప, ఎచ్చటా కార్య నిర్వహణ అధికారిగా వ్యవహరించలేదు. ఈ కట్టడాల నిర్మాణంలో వచ్చే ఎన్నో అవరోధాలను, "సిద్ధసిద్ధ్యో సమోభూత్వా సమత్వం యోగముచ్చతే" అనే "అల్లామాలిక్" అన్నభావంతో, స్వామి చేయిస్తున్నారు, "వారి ఇష్టం గదా" అని, గురువు ఇష్టాఇష్టాలకే వదలి, సేవకునిగా చేసిన గురుసేవ అది. గురుసేవలో

మనందరం ఎలా వ్యవహరించాలో చురకవేసి తెలిపే ఆచరణ, మార్గదర్శకత్వం ఇది.

8. శ్రీ సార్ ఇన్నిరీతుల గురుసేవ చేస్తుండగా, శ్రీ సాయిమాస్టర్ నిలయంలో ఆశ్రయంకోరి వచ్చే భక్తులనుండీ శ్రీ సార్ సాహచర్యంకోసం సాంగత్యంకోసం వచ్చేవారు, శ్రీ సార్‌ని దైవంగా భావించి, అనుభవం కల్గినవారివరకూ భక్తులు ఆశ్రయించినా, అందరినీ "సద్గురుడు విశ్వరూపుడు" అన్న ఎరుకతో, "అన్ని జీవుల్లో వెంకయ్య ఉన్నారు" అనే ఎరుకతో, శ్రీ సాయినాథుడు రాత్రి వచ్చిన వారిని కూడా, "కౌన్ రే?" అని ఎదురు వెళ్ళి, అర్ధరాత్రికూడా ఆదరించిన విధంగా శ్రీ సార్ ఆదరించేవారు. కొద్ది నెలలపాటు ఇంట్లో కాకుండా, శ్రీ సాయిమాస్టర్ నిలయంలో పడుకుని, రాత్రి వచ్చే భక్తులకు గేట్ తీసేవానిగా వ్యవహరించడం, "ఇక్కడ శ్రీ సుబ్బరామయ్యగారు ఎవరు?" అని సార్‌నే అడిగేంత సాధారణంగా వ్యవహరించడం సార్‌కే చెల్లింది.

సాయిలక్ష్మి, పోలియో పిల్లాడు, సీతారామయ్య గారు మొదలుకుని, ఎప్పుడూ వస్తూ ఉండే సాయి, లక్ష్మక్క, శివరత్నం, ప్రసాద్, నగేష్ వంటి ఆశ్రితులను, సద్గురు రూపంగా ఎంతో ప్రేమతో వారి కష్టకాలంలో విపరీత పరిస్థితులను కుడా ఎదుర్కొని ఆశ్రయమివ్వడం శ్రీ సార్‌కే చెల్లింది. వారి గురువుపై వారు వహించిన శ్రద్ధకు గీటురాయిగా నిలిచింది. ఆదరించిన వారు రాగద్వేషాలలో చిక్కుకుని వ్యవహరించినా, వారి వల్ల నిందలు,

ఎందరో వ్యక్తుల, సమాజం వ్యతిరిక్తత ఎదురైనా, శ్రీ స్వామికి వారు వహించిన శరణాగతితో ఆశ్రితులను ఉద్ధరించటం, వారికి స్వామి కృప కల్గేలా చేయడం, శ్రీ సార్‌కే చెల్లింది. శ్రీ సార్ జీవనమే "అన్ని రూపాల్లో వెంకయ్య ఉన్నారని వ్రాసుకోయ్యా" అన్న శ్రీ స్వామివారి మాటకు ఆచరణాత్మక భోద, రాగద్వేషాలు తాకని గురు సేవ అనేది మనం హృదయగతం చేసుకుని వారి కృప పొందేలా నడిపించమని ప్రార్థిద్దాం.

## భక్తుల అనుభవాలు

### శివయ్య గారి అనుభవాలు

శివయ్య గారు బ్రహ్మం గారి మఠం చూచుకొనే సరోజనమ్మ గారి బావగారి కొడుకు. ఆయనకు ఇప్పటికి (జులై 2021) 72 సంవత్సరాల వయస్సు. 1997 జులై లో కుటుంబ పరిస్థితుల వల్ల, ఆర్థిక ఇబ్బందుల వల్ల గొలగమూడి వచ్చియున్నారు. బ్రహ్మంగారి మఠం దగ్గర రెండురోజులు ఉన్నారు. ఎవరికీ ఏమీ చెప్పలేదు. సార్ శివయ్యగారిని రెండు రోజులు observe చేసిన తర్వాత ఆయనతో 'ఏమిటీ! చాలా బాధల్లో వచ్చినట్టున్నావు?" అని అడిగితే శివయ్య అవునన్నారు. అప్పుడు సార్ ఆయనను "మండలం పాటు స్వామి కి దీక్ష, స్వామి అన్నాల హాలులో అందరికీ నీళ్లు పోసిన తర్వాత భోజనం" చేయమన్నారు. ఆయనను తీసుకుని స్వామి వంటశాలలో ఉండే ఒకతనితో (కొండయ్యతో?) "ఇతను


శివయ్య. ఏదన్నా పని చూపించు” అని అన్నారు. సార్ చెప్పిన నియమాన్ని శివయ్య స్వామి దయ వల్ల 45 రోజుల (మండలం పైన) పాటు విజయవంతంగా పూర్తి చేయగలిగారు. ఆ సంవత్సరం ఆరాధన వారం తరువాత ఒకరోజు ఉదయం పూజ చెయ్యాల్సిన ఆయనకు ఏదో కారణం వల్ల రాలేదు. అప్పుడు స్వామి సేవకులు నాగయ్య గారు శివయ్యతో “పూజ చెయ్యటానికి సుబ్బరామయ్య అయ్యవారిని పిలుచుకు రమ్మన్నారు”. శివయ్య స్వామి సమాధి మందిరం నుండి బయలుదేరి అనికేపల్లి-నెల్లూరు రోడ్డులోకి తిరిగేసరికి (ప్రస్తుతం ఉన్న నల్ల పాల రాతి విగ్రహం) సుబ్బరామయ్య అయ్యవారు పంచె కట్టుకొని పూజకు ఎలా వస్తారో అలా వస్తూ శివయ్యను దూరంగా చూస్తూ “శివయ్యా! నేను వస్తున్నాను. పద పద” అని అన్నారు. ఎవరూ చెప్పకుండా సార్ కి ఎలా తెలుసని శివయ్య ఆశ్చర్యపోయారు. అదే రోజున శివయ్య స్వామి సమాధి మీద చీట్లు పెట్టి పూజయినా తర్వాత ఆ రోజు పూజారి (సుబ్బరామయ్య సార్) గారి చేత ఒక చీటీని తీసుకోవాలని ఆలోచన. శివయ్య పూజ ముందర స్వామి సమాధి మీద చీట్లు పెట్టించి స్వామి సమాధికి ప్రదక్షిణలు చేశాడు. పూజ అయిన తర్వాత సార్ వెళ్ళిపోతూ శివయ్యను చూసి వెనుకకు వచ్చి స్వామి సమాధి మీద నుండి ఒక చీటీ తీసి “బయలుదేరు, బయలుదేరు” అని తొందర పెట్టి వెళ్లిపోయారు. ఆ చీటిలో గొలగమూడికి బయట పనికి వెళ్ళమని శ్రీ స్వామి

వారి ఆజ్ఞ. చీటిలో ఏముందో చూడకుండా దాంట్లో ఏమి వ్రాసుందో సార్ కి ఎలా తెలుసు అని మరొక్కసారి ఆశ్చర్య పోయాడు.

శివయ్య దేశంలో ఏ మూల ఉన్నా ఆగష్టు లో స్వామి ఆరాధనకు గొలగమూడి వస్తారు. అలానే 2001 ఆగష్టు లో వచ్చారు. బ్రహ్మంగారి మఠంలో ఆయనను చూసిన సార్ "చచ్చి బ్రతికావు నీకేమయ్యా ఫో!" అని వెళ్లిపోయారు. ఆ మాటలు విన్న సరోజనమ్మ శివయ్యతో 'ఏమి రా! అయ్యవారు చచ్చి బ్రతికావు అంటున్నారు' అని ఆరా తీస్తే శివయ్య చెప్పాడు. 2001 జనవరి 26 న ఉదయం గుజరాత్ లో కచ్ భుజ్ లో భూకంపం వచ్చింది. సుమారు 30 కిలో మీటర్ల దూరంలో కడుతున్న డ్యామ్ లో శివయ్య పనిచేస్తున్నాడు. డ్యామ్ దగ్గర 100 మీటర్లు (300 అడుగుల) లోతులో పనిచేస్తున్నారు. అంత క్రిందకి వెళ్ళటానికి ఏటవాలుగా (స్లాన్ట్ గా) ఒక మార్గం ఉంది. ఎప్పుడైతే భూకంప ప్రకంపనలు వచ్చాయో 300 అడుగుల క్రింద పనిచేస్తున్న వారు భయంతో ఏటవాలుగా ఉన్న గోగా మీద నుండి వస్తున్నారు. శివయ్య కూడా అలానే పైకి వచ్చాడు. పైకి వచ్చిన తర్వాత భూకంప ప్రకంపనకు ఆటను క్రిందకి ఒరిగి ఆ ఏటవాలు గోడ మీద క్రిందకు జారుతూ క్రింద ఒక నీళ్ల పంపు వచ్చిన గొట్టానికి చేయి తగిలి ఆగిపోయాడు. అతని లాగా జారిన ముగ్గురు పనివాళ్ళు చనిపోయారు. శివయ్య చేతికి ఫ్రాక్చర్ అయ్యింది. తరువాత ఆస్పత్రిలో చేరిన తర్వాత అతని చెయ్యి అతుక్కొని మరలా పనిచేసాయి. ఇప్పటికీ ఆయన ఈ సన్నివేశాలు

చెప్పి సుబ్బరామయ్య సార్ వల్లే ఆయన బ్రతికున్నాడనీ, ఆయన జీవితం బాగుందని చెమర్చిన కళ్ళతో చెప్తారు.

గురుపూర్ణిమకు రుద్రాభిషేకం చేయాలని, ఆ రోజు వచ్చిన భక్తులకు భోజనాలు పెట్టాలని సుమతక్క (సార్ వాళ్ళ అమ్మాయి), శివరత్నం, నారాయణ, కోటేశ్వర రావు, పాబోలు వెంకటేశ్వర్లు నిర్ణయించారు. భోజనంలో వడలు చేద్దామని కోటేశ్వర రావు, నారాయణ శివరత్నంతో అంటే సింపుల్ గా మెనూ ఉంటే బాగుంటుంది అన్నాడు. శివరత్నం సుమతక్కతో ఈ విషయమై మాట్లాడితే సుమతక్క కూడా సింపుల్ మెనూ పెడదామని అన్నది. ఈ విషయం అమ్మగారితో ప్రస్తావించలేదు. గురు పూర్ణిమ నాడు రుద్రాభిషేకం, పూజలు సజావుగా జరిగాయి. వడలు వేసేది వద్దనుకున్నారు. ఆ రోజు భోజనాల తర్వాత శివరత్నం భార్య స్వరూపారాణి, రేవతి వెళ్లి అమ్మగారితో మాట్లాడుతున్నారు. మాటల మధ్యలో అమ్మగారు క్రిందటి రాత్రి సార్ కలలో కనపడి “వడలు తొడలు ఏమీ వద్దు” అని చెప్పారు. సార్ చెప్పిన విషయం అమ్మగారు వంట చేసే ముందర ఎవరికీ చెప్పలేదు. కానీ వడలు వండలేదు. ఈ సన్నివేశం జాగ్రత్తగా గమనిస్తే సార్ కి మనం చేసే విషయాలు తెలుస్తున్నాయనీ, సార్ మనస్సులో ఉన్న విషయం ఎవ్వరికీ భౌతికంగా చెప్పకుండానే ఆ విధంగా అందరినీ ప్రేరేపించి నడిపించడం సార్ యొక్క సర్వ సమర్థత్వానికి ప్రతీకలాగా కనబడుతోంది.



# సార్ తో (సాయి శివ డైరి విషయాలు)

## 01-03-05

సార్ రెండు వారాల క్రితం శివరత్నంతో చెబుతూ జనరల్ గా ఇలా అన్నారు: “నేను చెబుతున్నాను - డబ్బు సంపాదించాలన్న దృష్టితో (బాగా turn up చేయాలని) స్కూల్  పెడితే వాడికి చచ్చినా డబ్బు రాదు.  సేవ చేయాలన్న దృష్టితో పెట్టి, మనం ఆశించకుండా చేస్తుంటే, మనం వద్దన్నా మన నెత్తిన భగవంతుడు డబ్బు తోస్తాడు. నేను ఒక్కరిని కూడా అయ్యా నాకు ఇలా డబ్బు కావాలని అడగను. ఆయనే నెత్తిన వద్దన్నా తోస్తున్నాడు. నేను ముందుగా కలలో కూడా ఊహించలేదు,  సాయిమాస్టర్ నిలయం రెండు అంతస్థులు కట్టించాడు. సాయిమాస్టర్ సేవాట్రస్ట్ లో  ఒకటిన్నర లక్ష వేయించాడు.  మనం ఏదో విధంగా భుక్తికి సంపాదిస్తాము. కానీ అదే సేవ చేసుకుంటే ఏమైనా సంతృప్తి, సార్థకత ఉంటుంది. ఎక్కువ సంపాదించినా ఎక్కువ ఏమీ తినము. అది స్థిరాస్తుల రూపంలో ఉండవలసిందే. ఏది తిన్నా కడుపు నిండటమే కావలసింది. నాలుక దాటే వరకే పదార్థాలకి డిఫరెన్స్, నాలుక దాటి లోనికి పోయిందంటే ఇంక అదేమవుతుందో మనకు తెలియదు.  కొద్దిసేపటికి ఏదో ఒకటి తిని కడుపు నింపుకుంటే పోలే!

అందరూ మాస్టారు మాస్టారు అనేవాళ్లే కానీ ఆయన చెప్పింది చేసిన వాళ్ళు కారు.  ఆయన స్కూలు పెట్టమని ఏ0దరికో చెప్పారు.  ఒక్కరు కూడా వినలేదు. మాస్టర్ అంటే ఇష్టమే, ఆయన చెప్పేవి చాలా బాగుంటాయి. కానీ

చెప్పింది చేయడం లేదు. నాకు కాలు మీద గడ్డ వచ్చింది. దానికి ఎన్ని ఆకు పసర్లు పూసి కట్లు కట్టినా, మందులు వేసినా పగల లేదు. నాకు అది క్యాన్సర్ గడ్డనీ, నేను ఏదో తప్పు చేస్తే స్వామి పెట్టారని అనిపించింది. అప్పుడనిపించింది - రెండంతస్తుల బిల్డింగ్, బుక్ షాప్ ఇవేవీ ఇప్పుడేం చేయలేవు. కనీసం ఇక్కడ స్కూల్ లో హెడ్ మాస్టర్ తో నాకు ఖాళీ అవర్ ఏదైనా ఇస్తే పిల్లలకి కాసేపు స్వామి గూర్చి, మహనీయుల గూర్చి చెప్పున్నా బాగుండును. ఆ సంతృప్తి ఉండేది. కానీ ఇప్పుడు నా జీవితం చివరికి వచ్చేసింది, కొద్దిగా మిగిలి ఉంది. ఇప్పుడు నేనే చేయాలన్నా ఇంట్లో వాళ్ళు చెప్పుచ్చుకు కొడతారు. కానీ నువ్వు అలా కాదు. నీది మొదట్లో ఉంది. నువ్వు చేయొచ్చు. నేను స్కూల్లో చేసేటప్పుడు పిల్లల పందిని చూశావా ఎప్పుడైనా? అలా ఉండేవాడిని. ఎప్పుడూ కూడా పిల్లలు తిరుగుతూ ఉండేవారు. అప్పుడు అలా చేయించాడు. ఇప్పుడు ఇలా చేయిస్తున్నాడు" అన్నారు.

సాయిబాబా నా భక్తులకు అన్న వస్త్రాలకు లోటు రానియ్యనని చెప్పాడు. మనం లేమిని అనుభవించాలని ఉంటే ఎన్ని ఉన్నా అనుభవించి తీరవలసిందే. ఎంత అనుభవించాలో అంతే అనుభవిస్తాము. కాబట్టి ఆశతో నేను అంత సంపాదించాలి, ఒక మంచి ఇల్లు కట్టాలి ఇట్లాంటి లక్ష్యాలు పెట్టుకోకుండా ఆయన సేవ చేయడానికి రెడీ అవ్వాలి.

**18| 07|05**

2 వారాల క్రితం శివరత్నం సార్ తో 'సార్ మనసు అస్సలు కంట్రోల్ లో ఉండటం లేదు. ఆయన ముందు కూర్చున్నా ఆలోచనలు రకరకాల పనులు, విషయాలపై పోతోంది' అన్నారు. సార్ "ముందు రెండు నిమిషాల పాటు ఏ ఆలోచన లేకుండా కేవలం నామ స్మరణ చేయాలని పెట్టుకొని చేయాలి. తరువాత gradual గా ఆ పీరియడ్ ను పెంచుతూ రోజు అలా చేస్తుంటే అన్ని ఆలోచనలు పోతాయి" అన్నారు. అంటే మొదట కొన్ని రోజులు రెండు నిమిషాలు - ఐదు నిమిషాలు - 15 నిమిషాలు ఆ విధంగా పీరియడ్ ను పెంచాలి.

### 24-02-05

Last Saturday and Sunday గొలగమూడి లో ఉన్నాను. Sunday వచ్చే ముందు సార్ ఇంట్లో ఇలా చెప్పారు "పూర్వ కర్మానుసారం ప్రతి సన్నివేశం, మనం అనాల్సిన మాటలు నిర్ణయించబడి ఉంటాయి. మనం tit for tat లో ఏమేమి అనాలో నిర్ణయింపబడిన పోయి ఉంటుంది. అలాగే అంటాము. కానీ ఇప్పుడు మనం చేయవలసింది ఏమంటే, సన్నివేశం అయిపోయిన తర్వాత **రాగద్వేషాలు మనసులో కూడా వహించకుండా ఉండటమే**. అప్పుడు ఒక రవ్వ ముందుకు (స్టెప్ పైకి) వెళతాము. సన్నివేశంలో అరవకుండా ఉండటం రమణ మహర్షి, వెంకయ్య స్వామి లాంటివారు చేయగలరు తప్ప మన వంటి వారు సన్నివేశం అయిపోయాక రాగద్వేషాలు వహించకుండా ఉండటము. మనం అనవలసిన మాటలు

కూడా నిర్ణయించబడి ఉంటుందని ఏమిటి గుర్తు? మాస్టార్ ని కత్తి పుచ్చుకుని అమ్మలక్కలు తిడుతుంటే ఆయన గమ్మునా ఉండకుండా "నే చెప్పేది విను ధనంజయా! నే చెప్పేది విను" అన్నారు ఆయన అలా అనడం ఎందుకు?

రవి అన్నయ్యకు చెప్పమని చెప్పినవి:

1. టైం కి strict గా adhere అవడం
2. unflinching faith on God
3. ఏడుస్తూ గొలగమూడి రావడం ఉపయోగం ఉండదు. whole-hearted గా, ప్రీతితో రావాలి.

28-02-05

● Train of thoughts runs on the rails of likes and dislikes

● Be a witness of your thoughts

● Surrender to Guru; he will charge the battery and uses in whatever manner he wants. Put your efforts to show the sincerity, and he will take care of the rest

## అడగకనే అవసరం గుర్తించి సేవ - ఋణానుబంధం

(సాయి శివ) నాన్నగారు గొలగమూడి వచ్చి ఉండటంతో, వంట చేసి ఆ గిన్నెలు అమ్మ తోమ లేకుండా ఉంది. అమ్మ స్వామి తో "నేను తోమటం పని చేయటానికి, నాకు ఓపిక లేక ఉన్నది" అని చెప్పుకున్నది. స్వామితో చెప్పుకున్న సాయంత్రమే సార్ "మీరు ఇంక సామాన్లు తోమనవసరం లేదు. ఒక ఆమెను మాట్లాడాను. ఆమె పని చేయడానికి వస్తుంది అన్నారు" అమ్మతో. సార్ తో అమ్మ చెప్పకుండానే అవసరం గుర్తించి సారే అలా కుదిర్చారు. నిజానికి సార్ కి పనిచేసే వాళ్ల కోసం విచారించి, తిరిగి కుదర్చవలసిన అవసరం, అటువంటి ఆలోచన రావడం ఎలా సాధ్యం?

తరువాత ఋణానుబంధం గురించి చెబుతూ ఈ విషయం గురించి ఇలా చెప్పారు: అమ్మకు పని చేసి పెట్టడానికి మనిషి కోసం వెతుకుతున్నాను. సాయి మాస్టర్ నిలయం వెనకవైపు ఒకళ్ళు బాగా పేదవారు ఉన్నారు. ఆ ఇంటి దగ్గర, ఈ ఇంటి దగ్గర కొంత కొంత అడుక్కుని పెట్టించుకొని తింటుంటారు. ఆమె చేస్తుందేమో అని అడిగితే, పని చేయమని చెప్పింది. వీలు కాదండీ అని. మన చాకలి వాళ్ళని అడిగితే, ఆమె కూడా చేయనంది. అలాగే ఇంకో చాకలామె, కూడుకి సరిగ్గా లేని వాళ్లే, అడిగితే చేయనంది. మాకు వీలు కాదు అంది. ఇప్పుడు చేస్తున్న ఆమెను అడిగి-అడక్కుండానే



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

ఒప్పుకుని చేస్తానని ఒప్పుకొని, వచ్చి గిన్నెలు తోమటం, బట్టలుతకటం పనిచేస్తోంది. మిగిలిన వాళ్లకు మనకు ఋణానుబంధం లేదు. కాబట్టి వాళ్ళకి కూటికి ఇబ్బంది అయినా వచ్చి పని చేసి సంపాదించుకోవాలని బుద్ధి పుట్టడం లేదు. ఇప్పుడు ఒప్పుకున్నామెకు, మనకు ఋణానుబంధం ఉండటంతో ఈమె వెంటనే ఒప్పుకొని అన్ని చేస్తోంది. కాబట్టి ఎవరిపై ఎటువంటి భావము పెట్టుకోకూడదు" అన్నారు.

# సార్ లెటర్స్

11-6-2002 న సాయికి : విద్యుక్త దర్మం – గురు సేవ

గొలగమూడి,

11-6-2002

చిరంజీవి సాయి సుబ్రహ్మణ్యం గారికి శ్రీ స్వామి వారి ఆశీస్సులు సదా నీకుండాలని ప్రార్థిస్తూ పెసల సుబ్బరామయ్య వ్రాయడం WORK ALLOT చేశారని వినినందుకు చాలా సంతోషం. **మాస్టారు గారు అంటారు చేసే వాళ్లను చూస్తే బాబా ఇంకా పనులు ఇస్తూనే ఉంటారు. అయితే మనం దానిని ఒక చాలెంజుగా తీసుకొని బాబా మెప్పు పొందేంతగా చేయాలి. పనిని చూసి విడవకూడదు. అదే బాబా సేవ,** అంతేగాని కర్పూర హారతులు మాత్రమే కాదు అని చెప్పేవారు. విద్యానగర్ మందిర నిర్మాణమప్పుడు పవళింపు హారతికై పోగలిగేవాడిని. ఉదయం వేకువజామున నుండి క్యూరింగ్ నీరు పోయాలి. 10 గంటల తరువాత కూలీలకు, పిల్లలకు అన్నం

కూర సిద్ధం చేయాలి. కనీసం 3 సార్లు 3*4 kg వండాలి. పెద్ద అండా లేదు. అన్నాలు తిన్నాక బొచ్చలు తోముకోవాలి. 3 గంటల నుండి 5 గంటల వరకు CURING కు నీరు – 5 గంటల తర్వాత మరలా వంట పని వడ్డింపులు ఇక హారతుల కెప్పుడు హాజరయ్యేది. ఆ మహానుభావుడు ఎందుకో గాని నన్ను మాత్రం హారతులకు రావడం లేదేమి? అని అడగలేదు. పనిలో INVOLVE అయ్యాక తీరిక లేదు. **ఆయన పని అనే పరిశుద్ధమైన ఎరుకతో చేయి. PROJECT WORK కష్టమని ఎప్పుడు తలవవద్దు. అదే వారి సేవ అని ద్విగుణీకృతమైన ఉత్సాహంతో వారికి నమస్కరించి చేస్తూ ఉండు. ఆయనే నడిపిస్తాడు. అందరికంటే గొప్పగా వారి కృప పొందాలన్న ఒక్క ధ్యేయం ఉంటే వ్యామోహాలు, జిహ్వాచాపల్యాలు అన్నీ పోతాయి. ఇష్టమున్నా, లేకున్నా, తప్పుగా నైనా, సంక్షిప్తంగానైనా పూజ, పారాయణ, ప్రార్థనలు మానకుండా చేస్తుండు. EXERCISE REGULAR గా చెయ్యి.** JUST TO KEEP UP YOUR BODY IN TUNE WITH YOUR WORK. తాత గారు చెప్పినవన్నీ అవసరం లేదు.

శివ వ్రాసిన letter నిన్న చేరింది. అందులో హైదరాబాద్ అడ్రస్ లేదు. అది బెంగుళూరు నుంచి వ్రాసాడు గదా? హైదరాబాద్ POSTAL ADDRESS ఇవ్వు. ఇంత LATE అయ్యేందుకు కారణం ఒక్కటే. పొరపాటున శివ అడ్రస్ అంతా తెలుగులో వ్రాసారు. PINCODE వేయలేదు. గనుక SORTING లో ప్రక్కన పడేసి తెలుగు తెలిసిన వారి కొరకు వెయిట్ చేయవలసి వచ్చి లేట్ అయింది. పిన్ కోడ్ ఉన్నా త్వరగా వచ్చి ఉండును. హైదరాబాద్ లో శివ అడ్రస్ ఇవ్వు. తీరిక దొరికినప్పుడు మరల వ్రాస్తాను.

శ్రీ స్వామి వారి ఆశీస్సులు సదా మీ కుండాలని ప్రార్థిస్తూ,

పెసల సుబ్బరామయ్య.

**శ్రీ దర్గా స్వామి వారు చెప్పినట్లు సాయి, సాయి అనుకుంటూ ఎక్కువ పనులు వంట, స్నానం, travel-latrine లో వగైరా చేస్తుండు.**

శ్రీ బ్రహ్మం గారి మఠంనకు పంపిన cheque చేరినది. బెంగుళూరులో మీ area pincode వ్రాయి.

*********** సద్గురు దేవా శరణం శరణం ***********

26-07-2000 న లక్ష్మక్క గారికి : శ్రీ మాష్టారి సందేశాలు

గొలగమూడి,

26-07-2000

పూజ్య గురు బంధువు లక్ష్మక్క గారికి పె. సుబ్బరామయ్య నమస్కారములు.

నిన్న "నీ ఆలోచనలన్నీ నీ అహంకారమే" అన్నారు. **ఈ రోజు మరొక మహామంత్రం బోధించారు. "నీవు మనుషుల్లోకి పోయి వచ్చావు, నీవు పోసే జావ (సేవ) వద్దుపో" అంటున్నారు.**

మనుషుల్లోకి పోవడమంటే - ఎవరిని గురించి, ఏ ఆలోచన వచ్చినా (మంచి కానీ, చెడు కానీ) నేను మనుషుల్లోకి పోయినట్లే గదా.

**నా సేవ శ్రీ స్వామి వారు అంగీకరించాలంటే నేను ఈ పాడు మనసును ఎంత జాగ్రత్తగా ఒళ్ళు దగ్గర పెట్టుకొని పరిశుభ్రంగా ఉంచుకోవాలో గదా అని భయమేస్తుంది.** నా మనసును పరిశుద్ధంగా ఉండేటట్లు, ఉంచుకునేటట్లు నాకు సహాయము చేయమని ఆ మహనీయుని పాదపద్మముల కడ కన్నీటితో ప్రార్థిస్తున్నాను.

పూజ్యశ్రీ మాష్టారుగారు "నీవు అనుక్షణము మృత్యువుకు దగ్గరవుతున్నావు. మృత్యువు నిన్ను అనుక్షణమూ మింగుతుంది... కప్పను పాము మింగినట్లు. ఏ క్షణాన మింగుడు పూర్తవుతుందో తెలియదు. జాగ్రత్తగా ఇచ్చిన సదవకాశం సద్వినియోగపరచుకో, లేకుంటే బూడిదై రాలి పోతావు." అని ఆదేశిస్తున్నారు. వారి అమృతమయమైన సలహాలు నిరంతరం ఈ మట్టి బుర్రకు గుర్తుండేటట్లు చేయమని వారిని కన్నీటితో ప్రార్థిస్తున్నాను. ఇలాంటి మాటలు మీలాంటి వారితో చెప్పుకుంటే నాకు ఉపశాంతి, ఆనందంగా ఉంటుంది.

నమస్తే,

పె. సుబ్బరామయ్య.

--------- సద్గురు దేవా శరణం శరణం ---------

05-02-2003 న దమ్మపేట భక్తునకు : మనం చేసే పని స్వామి సేవ ఎప్పుడు అవుతుంది

గొలగమూడి,

05-02-2003

నమస్తే సార్! నాకు 04-02-2003 న మీ Invitation అందింది. ఆ రోజు post లో వేసే వీలు లేదు. 5th post చేస్తే 8th గాని అందదు గనుక వ్రాయలేదు. అందరికీ శ్రీ స్వామి వారి ఆశీస్సులు. లక్ష్మక్క గారికి మరీ మరీ చెప్పండి. **నిరంతరము మనం చేసుకునే పనే అయినా అది స్వామి సేవ అని భావించి ఆ గుర్తుతో రాగ, ద్వేష, అసూయా భావాలు లేకుండా చేయడం నేర్చుకోవాలి. ఉద్యోగం, సేద్యం, వ్యాపారం, వంట, చదువు అన్నీ వారి సేవలేనని గట్టిగా హృదయపూర్వకంగా గుర్తించి చేయడమే సాధన. సాయి కృప కల్గేందుకు మార్గము యాంత్రికము, లాంఛన ప్రాయమైన పారాయణ, పూజలు మాని సజీవమైనవి మొదలు పెట్టాలి.** లక్ష్మక్క గారు దీనిని వివరిస్తారు.

నమస్తే, పెసల సుబ్బరామయ్య

--------- సద్గురు దేవా శరణం శరణం ---------

# నిత్య సత్యులు శ్రీ సార్ తో అనుభవము

## ఓం నారాయణ ఆదినారాయణ

## సర్వ సమర్థుడు

శ్రీ సార్ తమ సర్వ సమర్ధత్వాన్ని ఎలా నిరూపించారో మదన్ కుమార్, సూళ్లూరుపేట ఇలా చెబుతున్నాడు.

నాకు ఏప్రిల్ నెలలో ఆఫీసులో చేస్తున్న ప్రాజెక్టులో ఊహించని సమస్య వచ్చింది దానిని ఎలా పరిష్కరించాలో ఏమీ తోచని పరిస్థితి. నాకు తెలిసిన మార్గాలన్నీ వెతుకుతున్నాను పరిష్కారం కనిపించట్లేదు. కానీ ప్రతిరోజు శ్రీ సార్ కి దండం పెట్టుకునే వాడిని సార్ చాలా unexpected సమస్య వచ్చింది మీరు దానిని సాల్వ్ చేయడానికి నాకు శక్తిని ఇవ్వాలి, సమస్య నుంచి పారిపోయే ప్రయత్నం మాత్రం చేయలేను (అంటే దీనిని మా టీం పరిష్కరించలేదు అని పై ఆఫీసర్ కి చెప్పి, సారీ చెప్పడం) అని దండం పెట్టుకునేవాడిని.

మా టీం మెంబర్స్ తో కలిసి నేను చేయని ప్రయత్నం లేదు చివరికి ఎలా ప్రయత్నం చేసినా ఈ సమస్యకు 100% పరిష్కారం రాదు కనీసం 60 నుంచి 70 శాతం అయినా పరిష్కారం చూద్దామని వివిధ రకాల ప్రయత్నాలు చేసాము. అన్నీ నిష్ఫలం అయ్యాయి.

కానీ ఊహకందని విధంగా శ్రీ సార్ ఒకరోజు ప్రేరణ పెట్టి కంప్యూటర్ లో ఒక మైనర్ సెట్టింగ్ మార్పు చేయించారు, అంతే అన్ని రోజుల నుంచి నన్ను, మా టీమ్ మెంబర్స్ ని ఇబ్బంది పెట్టిన సమస్య గాలి బుడగలా మాయమైపోయింది. ఆ మహనీయుని సర్వ సమర్థత్వానికి అవధులు లేవు.

మన కర్మ ని ఏదో ఒక రూపంలో కరిగించాలని ఆ మహనీయుడు మనకు పరిస్థితులను ఏర్పాటు చేస్తాడు, కానీ మనం మాత్రం దానిని గుర్తించకుండా ఇప్పుడు ఇబ్బందిగా ఉందని కష్టాన్ని అతి తొందరగా తొలగించమని ప్రార్థన చేస్తాము. మనకు ఏర్పరచే  అన్ని (ఇష్టమైనవి, కష్టమైనవి) పరిస్థితులను ఆయన ప్రసాదంగా స్వీకరించడమొక్కటే ఆయన మార్గాన నడవడం, అటువంటి శుభ్రమార్గంలో నన్ను నడపమని హృదయ పూర్వక ప్రార్థన చేస్తున్నాను.

********సద్గురు దేవా శరణం శరణం *********

## మహాత్ముల వాక్యాలు

**గురుసేవ:-** వారు తప్ప నాకన్యం లేదు అని శరణాగతి హృదయపూర్వకంగా చేసి సేవించాలి.

శ్రీ సుబ్బరామయ్య సార్ వ్రాసి, “మాస్టారు భోదామృతం” 282 పేజి లో ప్రచురించిన ఈ క్రింది లెటర్ గురుసేవ కు దర్పణం:



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి



గొలగమూడి
తేది. 25-10-2000

## లక్ష్మక్కగారికి లెటర్

పూజ్యగురు బంధువు లక్ష్మక్క గారికి పెసల సుబ్బరామయ్య నమస్కారములు. మీ లెటరు చేరినది. ధన్యవాదములు. మీ లెటరులో

(1) పోటీలు, వంతులు, కీచులాటలు - వ్యక్తి ప్రాధాన్యత

(2) రామదాసి సంఘటన

(3) ఆలోచనలన్నీ అహంకారమే

అన్న విషయాలు తమరు ప్రస్తావించారని తలంచుచున్నాను.

(1) పోటీలు, వంతులు, కీచులాటలు రావడానికి వ్యక్తి ప్రాధాన్యతలే కారణము. వ్యక్తి ప్రాధాన్యత ఎందుకు వస్తుంది. తాను మందిరానికి ఎందుకు వస్తున్నాడో తెలియక పోవడంవలన. ఏది చేసినా పరవాలేదు చేయక పోయినా పరవాలేదు ఎదుటి వ్యక్తి హృదయాన్ని గాయపరచరాదన్న ఎరుక ఏమారకుండా ఉంటే సున్నితమైన ప్రవర్తన వస్తుంది. ఆ ప్రవర్తన ద్వారా మన సంస్కరణ వీలౌతుంది. అవతలివ్యక్తి ప్రవర్తన పదిమందికి బాధకలిగిస్తుంది కదా అనవచ్చు. కానీ సర్వానికీ యజమాని సద్గురువే. ఆయనకు చెప్పి మన భాద్యత తీర్చుకుంటే సరి. ఈ ప్రయత్నంలో సబూరి మితిమీరి అవసరం. కానీ సద్గురువు మాత్రం శాశ్వత పరిష్కారంచేసి తీరుతారు. ఎవరైనాసరే గమ్యాన్ని గుర్తుచేసుకొని సాగుతుంటే పోటీలు, వంతులు, కీచులాటలకు తావే ఉండదు. అసలు గొడవంతా ఏదేదో సేవ అని భావించడంలోనే వస్తుంది. అసలు సేవ అంటే మననును నిగ్రహించడమే అని ఎరుగక పోవడమే ఈ గొడవకు కారణము. ప్రతివారిలోను వెలిగిపోతున్న సద్గురు జ్యోతికి ఆవరించియున్న మలినాన్ని తొలగించుకోవడమే అసలైన సేవ సాధన. మిగిలినదంతా వ్యక్తుల అజ్ఞానమే.

పోటీలు వంతులు కీచులాటలద్వారా గురువుగారు మన ఎడల కష్టపడతారని ఎరుగకపోవడమే అలా ప్రవర్తింపజేస్తుంది.

******సద్గురు దేవా శరణం శరణం *******